క్లుప్తంగా

వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

రాజాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని ఆశీర్వదించి, అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కోరారు. శుక్రవారం మండలంలోని బొద్దాం గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, నియోజకవర్గ అభివృద్ధిని రెట్టింపు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాల్‌నాయుడు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి, నక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే రోజుకు రూ.300



వేతనదారులకు సూచనలిస్తున్న ఏపీవో హరనాథ్

రేగిడి: నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 లభిస్తుందని ఏపీవో ఎస్.హరనాథ్ అన్నారు. మండలంలోని కొమిర, వెంకటాపురం, లక్ష్మీపురం, ఆడవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఎండలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయని, వేతనదారులు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలన్నారు. చల్లగా ఉన్న సమయంలో రోజుకు రెండు పూటలా పనులు చేయాలన్నారు. పని ప్రదేశంలో చలువ పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేసుకుని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఆయుర్వేదం ఆరోగ్యానికి శ్రేయస్కరం



వైద్య శిబిరానికి వచ్చిన వారితో ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్

రేగిడి: ఆయుర్వేదం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఖండ్యాం గ్రామంలో జోన్–1 ఆర్‌జేడీ శేఖర్ పర్యవేక్షణలో ఆయుర్వేద వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. శిబిరానికి హాజరైన మహిళలకు వైద్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు. ప్రతిఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, మనం తినే రోజువారీ ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బి.ప్రసాద్, బి.చక్రధర్, సింహాచలం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



అంబఖండి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

రేగిడి: చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని రేగిడి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆసిరినాయుడు సూచించారు. మండలంలోని అంబఖండి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. సకాలంలో చిన్నారులకు వేయాల్సిన వ్యాక్సిన్లు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గొడవలు జరగకుండా చర్యలు తీసుకోండి

చీపురుపల్లి: ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా పోలీస్ సిబ్బంది పటిష్టంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక చెప్పారు. పట్టణంలోని టీడీకే కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, ఎన్నికల ప్రత్యేక బెటాలియన్ సిబ్బందికి పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు పాటించాల్సిన చర్యలపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు, వివాదాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

రాజాంలో అభివృద్ధి పరుగులు

- వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో రాజాంకు సరికొత్త రూపు
- కొత్తగా ఆర్‌టీసీ కాంప్లెక్స్, రహదారుల నిర్మాణం
- రెండు అర్బన్ పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రిలో అదనపు భవనాల ఏర్పాటు
- అన్నివార్డుల్లో విరివిగా మౌలిక సదుపాయాల కల్పన
- సీఎం జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు



కొత్తగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్



రోడ్డు విస్తరణ పనుల తర్వాత విశాలంగా రాజాం ప్రధాన రహదారి

రాజాం: వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో రాజాం పట్టణంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగింది. కొత్తగా ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణం దగ్గర నుంచి రహదారుల నిర్మాణం, విస్తరణ, అన్నివార్డుల్లో సీసీ రోడ్లు, కాలువల ఏర్పాటు, ఏరియా ఆస్పత్రిలో అదనపు భవనాలు, రెండు అర్బన్ పీహెచ్‌సీ(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)ల నిర్మాణంతో రాజాం సరికొత్త రూపును సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2019కి ముందు(వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాకముందు) రాజాంలో ఇరుకురోడ్లు, ఎక్కడికక్కడ కనిపించే మురుగునీటి నిల్వలు.. రోడ్లు వేయకుండానే నిధులు దోచేసిన టీడీపీ కాంట్రాక్టర్లు.. ఉన్న పార్కును బాగుచేసుకోలేని దుస్థితి.. ప్రభుత్వ పాఠశాలలను వేధిస్తున్న వసతి సమస్యలు.. వ్యాపారుల ఇక్కట్లు.. రవాణా సదుపాయం లేక తగ్గిన అభివృద్ధి.. కనిపించేవి. ఇప్పుడు అలా కాదు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో రాజాంలో జరిగిన అభివృద్ధి చాలా స్పష్టంగా కనిపిస్తోంది. రూ.30 కోట్ల వ్యయంతో ప్రారంభించిన రాజాం ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా శ్రీకాకుళం రోడ్డులో హోండా షోరూం నుంచి పైడితల్లి ఆలయం వరకు 80 అడుగుల మేర వేసిన రోడ్డు రాజాం పట్టణానికి సరికొత్త రూపును తీసుకువచ్చింది. పట్టణ వాసులు కలలో కూడా ఊహించని విధంగా రెండో విడత రోడ్డు విస్తరణ పనులు, ఇరువైపులా అండర్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోంది. రాజాం ఏరియా ఆస్పత్రి వంద పడకలకు విస్తరించడంతో పాటు రూ.24 కోట్ల నిధులు కేటాయించి, అదనపు భవనాల నిర్మాణం, ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు, ప్రతీ పేషెంట్ బెడ్‌కు నేరుగా ఆక్సిజన్ కనెక్షన్ ఇవ్వడం వంటివి చేపట్టారు. అంతేకాకుండా రూ.1.60 కోట్లతో రెండు అర్బన్ పీహెచ్‌సీల నిర్మాణం చేపట్టి, సేవలను కూడా ప్రారంభించారు. వీటితో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న ప్రతీ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగింది.



కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అదనపు భవనం



కొత్తరూపు దిద్దుకున్న రాజాం అర్బన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



అభివృద్ధి చేసిన వైఎస్సార్ పార్కు



ప్రతీ వార్డులో ఇలా కొత్తగా వేసిన సీసీ రోడ్డు

పార్కుల్లో జిమ్‌ల ఏర్పాటు..

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజాంలో కొత్త ఆర్‌టీసీ కాంప్లెక్స్, పట్టణం మధ్యలో సారథి రోడ్డులో గతంలో ఉన్న వైఎస్సార్ పార్కును బాగుచేసి, రూ.30 లక్షల విలువైన జిమ్ సామగ్రిని అందులో ఏర్పాటు చేశారు. ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా బొబ్బిలి జంక్షన్‌లో పాడుబడ్డ ఎర్రవాని చెరువును రూ.1.08 కోట్ల వ్యయంతో ఆహ్లాదకరమైన పార్కుగా మార్చారు.

కొత్త ఊరు నిర్మాణం..

పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణ బిల్లులు మంజూరు చేశారు. కంచరాం సమీపంలో 1250 మందికి పైగా ఇళ్లపట్టాలు పొంది, పక్కా ఇళ్లు నిర్మించుకుంటున్నారు. దీంతో ఓ కొత్త ఊరే నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా రాజాంలో ఎక్కువగా నివాసం ఉండే కార్మికులు, రోజువారీ కూలీలు, ప్రజలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.620 కోట్ల మేర లబ్ధి చేకూరింది. వీటితో పాటు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసి, అందంగా తీర్చిదిద్దారు. అక్కడికి వచ్చే పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతో పాటు మంచి వసతిని కల్పించారు. గతంలోని టీడీపీ ప్రభుత్వం ఇందులో 10 శాతం పనులు కూడా చేయని దుస్థితిని పట్టణ వాసులు విమర్శిస్తున్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే రావాలి.. మా రాజాం మరింత అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారు.



కంచరాం సమీపంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు

సైకిల్ వద్దు.. ఫ్యాన్ ముద్దు..



పార్టీలో చేరిన రొంపల్లి గ్రామస్తులతో ఎంపీపీ లక్ష్మణరావు

రామభద్రపురం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండలంలోని పువ్వల మురళీకృష్ణ, పువ్వల వెంకటరమణల ఆధ్వర్యంలో రొంపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు, సోంపురం గ్రామ నాయకులు చొక్కాపు వెంకటనాయుడు, సేరెడ్డి భానుల ఆధ్వర్యంలో మర్రివలస గ్రామానికి చెందిన 14 కుటుంబాల వారు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో రొంపల్లికి చెందిన ముదిలి గురువులు, ముదిలి మజ్జిగౌరు, ముదిలి ముగతమ్మ, ముదిలి రామారావు, ముదిలి మారయ్య, లండ నాగభూషణరావు, పోతల పైడియ్య, ఆకుల కిరణ్, సొండి వెంకటరావు, అలాగే మర్రివలసకు చెందిన పి.జగదీష్, డి.వీరాస్వామి, బి.ధనుంజయరావు, డి.నూకాలు, డి.సోమేశ్వరరావు, డి.నడిపాడు తదితర కుటుంబాల వారు ఉన్నారు. వీరంతా సైకిల్ వద్దు.. ఫ్యాన్ ముద్దు.. జై జగన్, జై వైఎస్సార్ సీపీ అని నినాదాలు చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన నచ్చే పార్టీలో చేరామని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, జగనన్న రుణం తీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, పాలసొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ, నాయకులు పువ్వల నారాయణరావు, కనిమెరక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అంబఖండిలో టీడీపీకి షాక్..

రేగిడి: మండలంలోని అంబకండి గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామంలోని టీడీపీకి చెందిన యాదవ కులానికి చెందిన 30 కుటుంబాల వారు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులమయ్యే తామంతా పార్టీలో చేరుతున్నామని, ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన జోగ వెంకటరమణ, జోగ కనకయ్య, ఇద్దుమాని నారాయడు, సబ్బి అచ్చిత, దాసరి జగది, జోగ నారాయణరావు, ఎం.దాలినాయుడు, ముద్దాడ పైడిరాజు, ముద్దాడ రామారావు, పల్లి సింహాచలం, పల్లి గౌరినాయుడు, ముద్దాడ శ్రీను, ముద్దాడ రమణ తెలిపారు. కార్యక్రమంలో సంకిలి పీఏసీఎస్ అధ్యక్షుడు లావేటి వేణుగోపాలనాయుడు, ఎంపీటీసీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో 2024 విద్యా సంవత్సరంలో చేరేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.వి.రమణారావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ నెల 9 నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, మరిన్ని వివరాలకు ఐటీఐని సంప్రదించాలని కోరారు.

రాజాం సిటీ: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో వివిధ ట్రేడుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ వి.భాస్కరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మన్, సివిల్ వంటి కోర్సులతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డీజిల్ మెకానిక్ వంటి ఏడాది కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న వారు జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9000096048, 8309438446, 9959502238ను సంప్రదించాలని కోరారు.

బాడంగిలో భారీవర్షం

బాడంగి: మండల కేంద్రంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ఒక్కసారిగా మేఘావృతమై, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఇన్నాళ్లు వేసవి ఎండల కారణంగా తీవ్రమైన ఉక్కపోతతో ఇబ్బంది పడిన ప్రజలకు గురు, శుక్రవారాలు కురిసిన వర్షం కాస్త ఉపశమనమిచ్చింది.

సీఎం జగన్‌తోనే..
అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు



బంకురువలసలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రామభద్రపురం: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చడం జరిగిందని, మళ్లీ అధికారంలోకి వస్తే అవే మేనిఫెస్టోలోని హామీలను మరింత లబ్ధి చేకూరేలా నవరత్నాలు ప్లస్ పేరిట అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన సీఎం జగన్‌కు మనమంతా అండగా నిలవాలన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే మోసపూరిత హామీలతో ఓట్లు కోసం వస్తున్న టీడీపీ కూటమి నేతలను నమ్మవద్దన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, పాలసొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కమ్మవలస, కొండదేవుపల్లి, ముత్తాయవలస, కారాడ, కింతలివానిపేట, బంకురువలస గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. బూటకపు హామీలతో వస్తున్న టీడీపీ కూటమి నేతలను నమ్మవద్దని, నమ్మదగిన హామీలతో ఇప్పటివరకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చిన వైఎస్సార్ సీపీనే నమ్మాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

ప్రచార పర్వం

ఎన్నికల ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే గడువు ఉండడంతో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం జోరందుకుంది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరాయంగా ప్రచారం కొనసాగించి, ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్నారు. శుక్రవారం ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తుండడం విశేషం.

–సాక్షి నెట్‌వర్క్



సంతకవిటి: బూరాడపేటలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయడాన్ని తెలియజేస్తున్న సర్పంచ్ హరిబాబు, బూత్ కన్వీనర్ సింహాచలం



సంతకవిటి: శ్రీహరినాయుడుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తెర్లాం: కుసుమూరులో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న పార్టీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు, తదితరులు



తెర్లాం: జన్నివలసలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు



బాడంగి: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా ముస్లిం సోదరుల ప్రచారం



బాడంగి: కోటిపల్లిలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బాడంగి: మల్లంపేటలో ఈవీఎంలో ఫ్యాన్‌కు ఓటు వేయడాన్ని నేర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బొబ్బిలి: పెంట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు అప్పలనాయుడు, సర్పంచ్ విశాలాక్షి



రాజాంలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని హరిదాసును కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సతీమణి డాక్టర్ మాధవీలత



రాజాం: గడిముడిదాంలో ఈవీఎంలో ఓటు వేయడాన్ని వృద్ధురాలికి నేర్పిస్తున్న పార్టీ రాజాం రూరల్ కన్వీనర్ రాజగోపాలనాయుడు తదితరులు



రేగిడి: వందానపేటలో వైఎస్సార్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



రాజాం సిటీ: గోపాలపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కరపత్రం అందిస్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ సతీమణి డాక్టర్ మాధవీలత



వంగర: తలగాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్ ఉమామహేశ్వరరావు



వంగర: శ్రీహరిపురంలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం

ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి



రాజాం సిటీ: ఎన్నికల నిబంధనలు వివరిస్తున్న ట్రైనీ డీఎస్పీ మహేంద్ర



రామభద్రపురం: రామభద్రపురం గ్రామపెద్దలతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

రామభద్రపురం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలంతా సహకరించాలని డీఎస్పీ పి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ, ఎంపీటీసీ వసంతుల తిరుపతిరావు తదితరులతో శుక్రవారం సమావేశమైన ఆయన ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రచారాలు, ర్యాలీల సమయంలో అందరూ సంయమనం పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఎటువంటి తగాదాలు జరగకుండా చూడాలన్నారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఓటర్లు అంతా పాల్గొని, వారు స్వేచ్ఛగా ఓటు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీఐ తిరుమలరావు, ఎస్ఐ జ్ఞానప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: మండలంలోని పొనుగుటివలస గ్రామంలో ఎన్నికల నిబంధనలు, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణపై ట్రైనీ డీఎస్పీ మహేంద్ర శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల పరంగా కవ్వింపు చర్యలకు పాల్పడి, అల్లర్లు సృష్టించవద్దన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన వారిని ప్రలోభాలకు గురిచేయవద్దన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్.శ్రీనివాసరావు, సంతకవిటి ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంగర: మండలంలోని చంద్రంపేట, చౌదరివలస గ్రామాల్లో ఎన్నికల నిబంధనలు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణపై ఎస్ఐ వి.జనార్దన్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకునే సమయంలో ఎటువంటి వివాదాలకు పాల్పడవద్దన్నారు.